రథసప్తమి

) 25తేదీ మొదలు 31తేదీ వరకు

) రావినూతల ఆంజనేయులు

గ్రహస్థితి

సూర్య-కుజ-గురువులు 28 వరకు బుధుడూ
నం). శుక్రుడూ 29 నుండి బుధుడూ
మం). శని (కన్య). రాహువు (కుంభం).
ంద్రుడు (తుల, వృశ్చిక, ధనుర్మకరాల్లో).

గ్రహరాశ్యంతరయోగములు

26 శుక్రచంద్ర - బుధ నెప్ట్యూన్ - కుజ
ప్యూక్ (సమసప్తకం). బుధకుజ (యుతి)
7 రవి-హార్షల్ (కేంద్రం). 29 కుజచంద్ర
చంద్ర (కోణం). గురుచంద్ర-శనిచంద్ర
కేంద్రం). 30 శుక్రచంద్ర (కోణం). 31
జచంద్ర-బుధచంద్ర (కేంద్రం). శనిచంద్ర
కోణం).

మార్కెట్టు పరిస్థితులు

ఇండి బంగారాలు 26 వరకు బలహీనంగా
కుంటవి. 27, 28, 29 ల్లో అస్థిరం. వారాం
లంలో అభివృద్ధి. వాటాలు : అస్థిరం. పరిస్థి
లను గమనించడం అవసరం. అమ్మకోనడం
స్వల్ప లాభకరం. నూనెలూ-వేరుశెనగలూ-
ముదాలూ ప్రథమంలో స్వల్ప మందం.
రాంతానికి మరల హెచ్చుతవి.

మీ రాశిఫలం

మేషం (అశ్విని, భరణి, కృ 3/4 1 పాదం)

ఈ వారంలో 26 లోపుగా అతిముఖ్య
మైన ప్రయాణం ఒకటి జరుగుతుంది. పుణ్య
పుణ్యములను చూస్తారు 27, 28 ల్లో మీ సమ
స్థితిసవాలు చేయబడుతుంది అప్పుడు సమ
యానికి దగ్గర యుండరు ఒబ్బ చిక్కులు
ఎక్కువగా యేయుంటవి కాని వారాంతంలో
పరిస్థితి కలుగుతుంది స్థిరాస్తివ్యవహారా
లలో పేచీలుఎక్కువ 31 నగలూ వస్త్రాలూ
గంటారు సుఖంగా కాలక్షేపం జరుగు
ంది

వృషభం (కృత్తిక 2, 3, 4 రోహిణి,
మృగశిర 1, 2 పాదాలు)

ఈ వారంలో 28 లోపుగా వృత్తి వుద్య
గాలలో ముఖ్యమైన మంచిమార్పులు కలిగే
సూచనలున్నవి ధనాదాయం పెరుగుతుంది.
సంఘంలో హోదా హెచ్చుడమేకాకుండా
పెద్ద అదృష్టానికికూడా దారి తీయవచ్చు.
స్తువాహనాలు కొనడానికీ, గృహక్షేత్రా
ను అభివృద్ధిపరచడానికీ అవకాశాలు
ంగుతవి 29 30 ల్లో అప్పులు తెచ్చిన
టుమండి వత్తిడి కలుగుతుంది 31 ఆరోగ్య
గం ఆశాభంగం

మిథునం (మృగశిర 3, 4 పాదాలు ఆర్ద్ర,
పునర్వసు 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో 27 ఉదయంవరకూ వృత్తి
పరిస్థితులు ఎటూ కదలనీయవు. క్రమ
వ ఆరోగ్యం కూడా తిన్నగా
రాసి వ్యవహారాల సంబం
మేచీలు కలుగుతవి 27, 28 ల్లో
పరంటాలు మొదలగు శుభకార్యాలు
లుగుతారు వ్యాపారాదులు డబ్బు
గుతగి తగ్గుతుంది 29, 30, 31 ల్లో
మనుష్యులతో వ్యాపార వృత్తులు
రంగుచేసే అవకాశాలు కలుగుతవి. 31 శుభ
ర్త.

కర్కాటకం (పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

ఈ వారంలో దైవబలం బాగా యుండడం
వ్యవహారపు చిక్కులు చాలావరకు తగ్గ
సంఘంలో ప్రతికూలతల బాధ వదలు
దరి మనశ్శాంతిని పొందకలుగుతారు.
రవం హోదా ఆదాయంలో పెద్దఅభివృద్ధి
చనలు కలుగుతవి. 29, 30 ముఖ్యపరి
స్కారాలకూ, పెట్టుబడులకూ 31 ప్రయా
నికి గౌరవస్తులను కలవడానికి వీలుం
ంది.

సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1 పాదం)

ఈ వారంలో వ్యవహారచిక్కులు తగ్గే
చనలు ఎక్కువగా యుండడం వల్ల
ధైర్యంతో వృత్తి వుద్యమాలలో ముందుకు
పోకలుగుతారు. ధనాదాయంకూడా కొంత
పెరుగుతుంది. సంతోషకరమైన వార్తలు
వింటారు. కుటుంబంలో శుభకార్య ప్రయ
త్నాలలో అనుకూలత అగపడుతుంది. 25,
26 పరిస్కారాలకూ, ప్రయాణానికీ మేలు.
31 శుభవార్త.

కన్య (ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త
చిత్త 1, 2 పాదాలు)

ఈ వారంలో 25, 26 ల్లో శరీర మానసిక
విశ్రాంతియుండదు. కుటుంబ ఆర్థికవిచారం
రేగ పట్టనివ్వదు. 27, 28 ల్లో శుభసంతోష
కార్యాలూ, అందుకు సంబంధించిన ప్రయా
ణం,-వ్యాపార వృత్తుల్లో పరిస్కారాలు
సులభంగా జరుగుతవి. 29, 30 ల్లో శ్రమ
అధికం. ఫలం స్వల్పం వారాంతంలో ఆరో
గ్యభంగం ఆశాభంగం ముఖ్య కార్యక్రమం
వాలా వెనుకపడుతుంది.

తుల (చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ
1, 2, 3 పాదాలు)

ఈ వారంలో మీరు మీలయినంతవరకు
ప్రశాంతితో కాలం వెళ్లబుచ్చడానికి ప్రయ
త్నంచేయండి. వృత్తి ఉద్యమాలల్లో అను
కూల వాతావరణం హెచ్చుతుంది. శుభ
కార్యాలలో బంధువుల ప్రతికూలత తగ్గడం
వల్ల నిర్ణయం జరుగుతుంది. 25, 26 ల్లో
ప్రయాణం, ఆప్త సమాగమం సంతోషం కలి
గించకలదు. సంఘంలో హోదా పెరుగు
తుంది, 27, 28 ల్లో విశ్రాంతియుండదు.
29, 30, 31 పరిస్కారాలకు అనుకూలం.

వృశ్చికం (విశాఖ 4 పాదం, అనూరాధ
జ్యేష్ఠ)

ఈ వారంలో పరిస్థితులు గత వారంలో
కన్నా మేలుగాయుంటవి. ఆరోగ్యాభివృద్ధి
కలుగుతుంది. 25, 26 ల్లో ఆప్తుల తృప్తి
కొరకు 27, 28 ల్లో విందు వినోదాలకు, వస్తు
వులు వస్త్రాలూ కొనడానికి ఖర్చులుచేస్తారు.
వ్యాపారవృత్తులు అనుకూలంగా యుంటవి.
31 పరిస్కారాలకూ, నూతన యత్నానికీ అను
కూలం శుభవార్త.

స్టాలిన్‌గారి జకోస్లావేకియా

ఉపాధ్యాయులూ - విద్యార్థులూ

జకోస్లావేకియా పరిస్థితి వివరించుతూ, రచయిత ఈ వ్యాస మాలలో అనేక చిత్రవిచిత్రమైన విషయాలన్నీ తెలియజేస్తున్నారు. జాన్ బార్‌టక్ జకోస్లావేకియానుంచి పారిపోయి వచ్చి ప్రస్తుతం పశ్చిమ రాజ్యాలలో తలదాచుకుంటున్న ఒక కాందిశీకుడు.

1

జెకోస్లావేకియాలో కమ్యూనిస్టు ప్రభుత్వం యేర్పడగానే, కొత్త విద్యాశాసనాన్ని అమలు జరిపారు.

'జాతీయ సంప్రదాయ సిద్ధమైన అభ్యుదయ భావాలూ, మానవత్వ సిద్ధాంతాలూ విద్యార్థులకు బోధించాలి. స్వతంత్రమైన భావన, కార్యదక్షత, సృజనాశక్తి, సమాకారభావం పెంపొందించుతూ తమంతతాముగా విద్యాబుద్ధులు సంపాదించుకుని అభివృద్ధికి రాగలిగే లాగు విద్యార్థులకు ప్రోత్సాహ మివ్వాలి; ఇవి ఆ శాసనంలో వున్న మెరుపు ముక్కలు. ఆచరణలో మాత్రం అంతా చిత్రవిచిత్రంగా జరిగింది.

అతని బంధువులు కొంతమంది యింకా అక్కడ వుండటంచేత అతని అసలుపేరు చెప్పటానికి వీల్లేదుగాని - కారెల్ అనే మిత్రుడుండేవాడు. నాకు మల్లేనే అతను కమ్యూనిస్టుపార్టీ సభ్యుడు కాదు - కాని కమ్యూనిస్టుగా నటించితే తీరిపోతుందనే, పంథాలో నడిచేవాడు. ఇద్దరం ఒక పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నాం. అతను నెమ్మదిగా, పాఠశాల తాలూకు కార్యాచరణ సంఘంలో సభ్యత్వం సంపాదించాడు.

ఈలోగా చాలామంది ఉపాధ్యాయులు పాఠశాలలోనుంచి అదృశ్యమై పోయారు. ఒకనాడు కారెల్ నాదగ్గిరికొచ్చి 'నీతో ఒక విషయం మాట్లాడవలసిందిగా నాకు ఆదేశం వచ్చింది' అన్నాడు.

'ఏమిటి ?' -

'పార్టీ సభ్యులుకాని ఉపాధ్యాయులెవ్వరూ రాజకీయాలు మాట్లాడగూడదు.

'దాని అర్థం ?'

'అంటే ప్రభుత్వానికి వ్యతిరేకంగా యేవీ మాట్లాడ గూడదన్నమాట. ట్రూమన్ ఫాసిస్టనీ, యుద్ధోన్మాది అనీ అలాంటి ధోరణిలో మాట్లాడితే మరేమీ ఫరవాలేదు. అవన్నీ రాజకీయాల క్రిందికిరావు'

'ఓహో అలానా?' అని గొణిగాను.

'ఇవన్నీ నా అభిప్రాయా లనుకోకు తిమ్మడూ! అవకాశం దొరికితే చాలు పరిహాస్యదాటి ఉడాయించటానికి సిద్ధంగా కనిపెట్టుకు కూర్చున్నాను' అని వెళ్లిపోయాడు.

అనంతరం, కారెల్ పరిహాస్యదాటి ఉడాయించ టానికి ప్రయత్నించినట్టు - పట్టుబడ్డట్టూ తెలిసింది. చాలాకాలం అతనిచేత, ఒక లేబర్ క్యాంపులో బానిసలరిగేదాకా పని చేయించారు. ఆనంతరం మరొక పర్యాయం ప్రయత్నించి తప్పించుకున్నాడు.

పికాసో శాంతి పావురాలు

అనంతరం, స్టాలిన్ నినాదాలూ పికాసో శాంతి పావురాలూ గోడలనిండా కిటికీల నిండాఎక్కువై. రష్యా యెర్రజండాను స్వాతంత్ర్య ప్రతిచిహ్నంగా అంతా ఉద్దాటించుతూవుండేవాళ్లం. ఇతర భాషలేమైనా నేర్చుకుంటే రష్యన్ భాషకూడా నేర్చుకోవాలనే నిషేధం వుండేది.

మాతోపాటు, ఆ పాఠశాలలో మేరీ అనే పంతులమ్మ వుండేది. ఆమెకు తక్కిన ఉపాధ్యాయులందరికీ మల్లేనే, నాదాపు ఒక 50 మంది పిల్లల్ని అజమాయిషీ చేస్తూ ఎప్పటికప్పుడు వాళ్ళ స్థితిగతులను పైవాళ్ళకు తెలియజేయవలసిన పనివుండేది.

ఒకనాడు నేను ఆమెను చూడ్డామని వెళ్లాను. ఆమెకు పైకి పంపించవలసిన ఫారములు పూర్తి చేస్తోంది. వాటిలో, తండ్రిపేరూ, ఏ పార్టీకి సభ్యుడు? వర్గచైతన్యం ఎలాంటిది? రాజకీయ చరిత్ర యేమిటి? నమ్మదగిన మనిషేనా?- ఈ వగైరా వివరాలన్నీ వున్నాయ్.

వాటినిచూసి 'అతి ఏవిటీదంతా? నువ్వూ వాళ్లింకూడా బాధ్యుల్లోకి రాకుండా ఈఫారములన్నీ ఎలా పూర్తిచేసి పంపించుతున్నావని అన్నాను. ఏదో ఇబ్బంది రాకుండా వుండే పద్ధతిలో, పిల్లల్ని అడిగే వాళ్లకిష్టం వచ్చినవివ్రాసి పూర్తిచేసి పంపుతున్నాను - ఏదో నొకటివ్రాసి పంపాలిగామరి?' అన్నది.

ఒకనాడు అకస్మాత్తుగా ఆవిడ అజమాయిషీలోవున్న పిల్లలను తనిఖీ చేయటానికి డైరెక్టరు వచ్చాడు. ఒక విద్యార్థిని దగ్గిర ఏదో ప్రభుత్వ వ్యతిరేక కరపత్రం వున్నట్టు అనుమానంవేసి, అందర్నీ గోడవేపుకు తిరిగి నిలోచ్చుమని ఆజ్ఞాపించి వాళ్ల డ్రాయర్లన్నీ సోదాచేశాడు. పీపుల్సు డెమాక్రటైను నాలతో పోలిస్తే మేరీ దుర్మరుగ లాడేది. పాపం ఈ సంఘటనమాత్రం మాత్రం యేమీ చెయ్యలేకపోయింది. అయినా మేరీకి - విద్యాశాఖ సంలో చెప్పబడిన "సమాకార కార్యక్రమం" లో విశ్వాసంపోలేదు.

మరొక ఉపాధ్యాయిని, తన తరువాతిలో, "పార్టీ" పేరు చెప్పగానే ఒక విద్యార్థి పక్కున నవ్వటంచూసి మండిపడ్డది. పోలీసుల్ని కేకేయించుతానని హడలగొట్టింది. పార్టీ అంటే, ప్రపంచంలోవున్న ఏకైకపార్టీ అనీ, ఎన్నడూ తప్పుచెయ్యనిపార్టీ అనీ,పరాయివాడు నవ్వితే భయపడే ఈపార్టీపట్ల ఆ విడకు పరమవిశ్వాసం మరి?

జాతీయవార్తాసంస్థ అయిన పి. టి. ఐ కి జనరల్ మేనేజరుగా నియమించబడిన శ్రీ ఎ. యస్. భరతన్. వీరు యిటీవలివరకూ ఆ సంస్థలోనే జాయింటు జనరల్ మేనేజర్‌గా పనిచేస్తూవుండేవారు. రాయిటర్ వగైరా వార్తాసంస్థలలో 22 సంవత్సరాలు పనిచేసి అనుభవం గడించిన వీరు, ఈజాతీయ వార్తాసంస్థ నిర్వాణానికి చాలాపాటు బడ్డారు.

జాన్ బార్‌టక్

కమ్యూనిస్టుపార్టీ సభ్యుడు కాదు - కాని కమ్యూనిస్టుగా నటించితే తీరిపోతుందనే, పంథాలో నడిచేవాడు. ఇద్దరం ఒక పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నాం. అతను నెమ్మదిగా, పాఠశాల తాలూకు కార్యాచరణ సంఘంలో సభ్యత్వం సంపాదించాడు.

ఈలోగా చాలామంది ఉపాధ్యాయులు పాఠశాలలోనుంచి అదృశ్యమై పోయారు. ఒకనాడు కారెల్ నాదగ్గిరికొచ్చి 'నీతో ఒక విషయం మాట్లాడవలసిందిగా నాకు ఆదేశం వచ్చింది' అన్నాడు.

'ఏమిటి ?' -

'పార్టీ సభ్యులుకాని ఉపాధ్యాయులెవ్వరూ రాజకీయాలు మాట్లాడగూడదు.

'దాని అర్థం ?'

'అంటే ప్రభుత్వానికి వ్యతిరేకంగా యేవీ మాట్లాడ గూడదన్నమాట. ట్రూమన్ ఫాసిస్టనీ, యుద్ధోన్మాది అనీ అలాంటి ధోరణిలో మాట్లాడితే మరేమీ ఫరవాలేదు. అవన్నీ రాజకీయాల క్రిందికిరావు'

'ఓహో అలానా?' అని గొణిగాను.

'ఇవన్నీ నా అభిప్రాయా లనుకోకు తిమ్మడూ! అవకాశం దొరికితే చాలు పరిహాస్యదాటి ఉడాయించటానికి సిద్ధంగా కనిపెట్టుకు కూర్చున్నాను' అని వెళ్లిపోయాడు.

అనంతరం, కారెల్ పరిహాస్యదాటి ఉడాయించ టానికి ప్రయత్నించినట్టు - పట్టుబడ్డట్టూ తెలిసింది. చాలాకాలం అతనిచేత, ఒక లేబర్ క్యాంపులో బానిసలరిగేదాకా పని చేయించారు. ఆనంతరం మరొక పర్యాయం ప్రయత్నించి తప్పించుకున్నాడు.

పికాసో శాంతి పావురాలు

అనంతరం, స్టాలిన్ నినాదాలూ పికాసో శాంతి పావురాలూ గోడలనిండా కిటికీల నిండాఎక్కువై. రష్యా యెర్రజండాను స్వాతంత్ర్య ప్రతిచిహ్నంగా అంతా ఉద్దాటించుతూవుండేవాళ్లం. ఇతర భాషలేమైనా నేర్చుకుంటే రష్యన్ భాషకూడా నేర్చుకోవాలనే నిషేధం వుండేది.

మాతోపాటు, ఆ పాఠశాలలో మేరీ అనే పంతులమ్మ వుండేది. ఆమెకు తక్కిన ఉపాధ్యాయులందరికీ మల్లేనే, నాదాపు ఒక 50 మంది పిల్లల్ని అజమాయిషీ చేస్తూ ఎప్పటికప్పుడు వాళ్ళ స్థితిగతులను పైవాళ్ళకు తెలియజేయవలసిన పనివుండేది.

ఒకనాడు నేను ఆమెను చూడ్డామని వెళ్లాను. ఆమెకు పైకి పంపించవలసిన ఫారములు పూర్తి చేస్తోంది. వాటిలో, తండ్రిపేరూ, ఏ పార్టీకి సభ్యుడు? వర్గచైతన్యం ఎలాంటిది? రాజకీయ చరిత్ర యేమిటి? నమ్మదగిన మనిషేనా?- ఈ వగైరా వివరాలన్నీ వున్నాయ్.

వాటినిచూసి 'అతి ఏవిటీదంతా? నువ్వూ వాళ్లింకూడా బాధ్యుల్లోకి రాకుండా ఈఫారములన్నీ ఎలా పూర్తిచేసి పంపించుతున్నావని అన్నాను. ఏదో ఇబ్బంది రాకుండా వుండే పద్ధతిలో, పిల్లల్ని అడిగే వాళ్లకిష్టం వచ్చినవివ్రాసి పూర్తిచేసి పంపుతున్నాను - ఏదో నొకటివ్రాసి పంపాలిగామరి?' అన్నది.

ఒకనాడు అకస్మాత్తుగా ఆవిడ అజమాయిషీలోవున్న పిల్లలను తనిఖీ చేయటానికి డైరెక్టరు వచ్చాడు. ఒక విద్యార్థిని దగ్గిర ఏదో ప్రభుత్వ వ్యతిరేక కరపత్రం వున్నట్టు అనుమానంవేసి, అందర్నీ గోడవేపుకు తిరిగి నిలోచ్చుమని ఆజ్ఞాపించి వాళ్ల డ్రాయర్లన్నీ సోదాచేశాడు. పీపుల్సు డెమాక్రటైను నాలతో పోలిస్తే మేరీ దుర్మరుగ లాడేది. పాపం ఈ సంఘటనమాత్రం మాత్రం యేమీ చెయ్యలేకపోయింది. అయినా మేరీకి - విద్యాశాఖ సంలో చెప్పబడిన "సమాకార కార్యక్రమం" లో విశ్వాసంపోలేదు.

మరొక ఉపాధ్యాయిని, తన తరువాతిలో, "పార్టీ" పేరు చెప్పగానే ఒక విద్యార్థి పక్కున నవ్వటంచూసి మండిపడ్డది. పోలీసుల్ని కేకేయించుతానని హడలగొట్టింది. పార్టీ అంటే, ప్రపంచంలోవున్న ఏకైకపార్టీ అనీ, ఎన్నడూ తప్పుచెయ్యనిపార్టీ అనీ,పరాయివాడు నవ్వితే భయపడే ఈపార్టీపట్ల ఆ విడకు పరమవిశ్వాసం మరి?

గుజ్జనగూళ్లు

అతి తెలివి

ఎ. వెంకటరావు

ఒకానొకప్పుడు, ఒక ఊరి అవతల ఒక మహారణ్యం ఉండేదట. ఆ అరణ్యానికి మధ్యనో పెద్ద పరస్సు. ఆ అడవిలో కోతులు చిన్నవి, పెద్దవి మూకలు, మూకలుగ ఉంటుండేవి. యెప్పుడూ ఏదో చిన్న విషయంపై గిల్లి కజ్జాలు పెంచుకొని, పెద్దవాటిలో పెద్దవు చిన్న వాటిలో చిన్నవి తిగువులాడుతూ ఉండేవి. చిన్న కోతులు "కోతి వెధవసులు" చేస్తూంటాయి, పెద్ద కోతులు చివాట్లు తలవాంచేటట్లు చేస్తూంటాయి, పరిపాటైపోయింది.

ఒక రోజున పిల్లకోతులన్నీ సమావేశం చేసి, తామందరికీ ఒక నాయకుణ్ణి ఎన్నుకొని, ఒక సంఘంగాగ ఏర్పరుచుకోన్నారు. ఈ సంఘంలోని కోతులు, బస వేరేచెట్టుకి మార్చి వేసేయి.

ఈ సభజరిగి కొంతకాలం గడిచింది. ఇలా ఉంటుండగ, ఒకనాటి అర్ధరాత్రి రుమున, వాళ్ల 'అతి తెలివి' నాయకుడు నిద్రనుంచి లేచి సరస్సు నీళ్లలో చంద్రుని ప్రతిబింబం చూసి, చంద్రుడు ఆకాశంనుండి ఒక్కమారుగా నీళ్లలోకి పడిపోయాడు! ఎవ్వరూ చూడకముందే మనం అందలేకంటే ముందుగ చంద్రుణ్ణి లేపి వేయాలి. హూ!" అంది అధికారగర్వం ఉట్టి పడేటట్లు.

అసలే కోతులు! 'దున్న ఈనినదంటే, దూనిని కట్టమన్నట్టు', అన్ని కోతులు సరస్సు దగ్గరకు వెళ్లి, దగ్గరున్న చెట్టెక్కి నీటిమీదకు బాగా వాలియున్న కొమ్మమీదకు అన్నీ చేరుకున్నాయి. ఈహడావిడిలో ఒక్కసారైనా ఆకాశంలోని చంద్రుణ్ణి చూస్తే ఒట్టు.

"మనమంతా ఒకరిపోక ఒకరు పట్టుకొని, కొమ్మనుండి వ్రేలాడుదాం. అప్పుడు మనలో ఒకరు మనమీదుగా నడిచి, నీటిలోని చంద్రుణ్ణి ఇవతలకు లాగాలి." అన్నాడు నాయకుడుగారు.

"బుద్ధికి బృహస్పతే మన నాయకు" డను కుంటూ, మిగతా కోతులన్నీ నీటి మీదకు వ్రేలాడేయి. నాయకుడుగారు, వారిమీదుగా నడచి వెళ్లి నీటిలో చేయి పెట్టేరో లేదో ఇంకా! ఫెళఫెళమని వాళ్లు వ్రేలాడుతూన్న కొమ్మకొప్పా, విరిగి నీటిలోకి పడిపోయింది—దభుక్కున !...!! కొమ్మతోటే కోతులూ సరస్సులో పడిపోయాయి.

ఈశబ్దాన్ని విన్న పెద్దకోతులన్ని గబగబ పరుగెత్తుకొని వచ్చి, చిన్నకోతుల్ని ఒక్కదాన్నే ఒడ్డుకిలాగి, కాపాడేయి.

అసలు జరిగిన కథంత విన్నతర్వాత, పండుకోతులు, "మేము చెప్పలేదూ? పెద్దవాళ్ల మాట వినకపోతే యేమౌతుంది? అందుకనే అధిక తెలివితేటలు కూడదన్నాం.తగినశాస్తి అయిందికదా!" అని బుద్ధి చెప్పేయి. పిల్ల కోతులు కుక్కిన పేలులాగ, మరిమాట్లాడితే ఒట్టు.

ఆర్యుల ఆదిదేశ మేది ?

(7-వ పేజీ తరువాయి)

కాశ్మీర్ విషయంగూడా యిలాంటిదే. ఆది ఆర్యభాష వ్యాకరణం భారతదేశంలోని సంస్కృతం, పాలి, ప్రాకృతం మొదలైన భాషలవరకు వ్యాప్తమవడం నిశ్చయం. రామునికొడుకు, 'రామస్య పుత్రః' అను దానిని చూడండు. వాక్యంలోని 'సః', 'కొడుకు' శబ్దాలు దేశ్యములు.

Rama's Son అంటే సంస్కృతంలోని 'రామస్య పుత్రః'కి ప్రాకృతరూపమవడం నిశ్చయం.

కాశ్మీరం వొహ నాడు 'కాశ్యపస్య మీరః'నో లేక మరొకరూపాన వ్యవహృతమై ఉండడం సత్యదూరం కాదనుకుంటాను. క్యాస్పియన్ సాగరానికి యీ పేరే ఉండింది. జర్మనిభాషలో దీనికి 'కాస్పిశెమేర్' అనడంవల్ల 'కశ్యపస్య మేరుః' లేక 'మీర' అనేపేరు పెట్టిఉంటే అది విక్కృతకారంలో 'కాశ్మీరు' ఐవుండేదేమో! భారతదేశమే ఆర్యుల ఆదిదేశమని నిశ్చయించిన చారిత్రక ప్రవీణు లీ సందేహాలని సమాధానపరుస్తారో గమనించాలి.

మిన్నయని చానిని గన్న విద్వద్వతంసులు ప్రకటనకు ప్రోత్సహించిరని శ్రీ వంకటేశ్వరులుగారు పీఠికలో దెల్పిరి. ఆ విద్వద్వతంసులు తెల్పిన, యొన్నియో యున్న "మిన్న" విషయములలో కొన్నియైన వివరింపక ఇట్టి అతివ్యాప్తి వాక్యమును విడదుట సమర్థనీయము కాదేమో!

* * *

అమరకోశము

అమరసింహకవి ప్రణీతము. ప్రకాశకులు: రాయలు అండ్కంపనీ, కడప. వెల 6 రూ.

మన ప్రాచీనవిఘంటువులలో కెల్ల అమరకోశము తెలుగునికము వంటిది. దీనికిప్పుడు అనేకమైన ప్రచురణలు లభ్యమైయున్నవి. ఇది ఇంకొకటిఅయినను, అనేకవిశేషములుగా ఇది ఒక కొత్తదనము కలిగియున్నది. ముఖ్యమైనది ప్రస్తుత పాఠకలోకపు అభిరుచులకు, అవసరమునకుతగినట్లు ఇందులో తెలుగుటీకా వివరణములతోబాటు ఇంగ్లీషు, హిందీపర్యాయ పదములుకూడ ఇవ్వబడియున్నవి. ప్రచురణ కూడ నిర్దుష్టముగా, చక్కనిమార్పు తీర్పులతో నున్నది,

(ప్రకాష్ పిక్చర్స్‌వారి 'దిలీప్' చిత్రంలో ముఖ్యపాత్ర నిర్వహిస్తున్న జి. వరలక్ష్మి.

సినిమా

నగరంలో సినిమాలు

అశోక్	'భాయ్‌బహెన్'	(హిందీ)
వెల్లింగ్టన్	'మంగళ'	,,
మహారాణి	'మీనాబజార్'	,,
కాపిటల్	'సంగ్రామ్'	,,
నెప్టూన్ / స్టార్	'ప్యార్'	,,
క్రౌన్	'ప్రతిమ'	,,
పయనీని	'గుణసుందరి కథ'	(తెలుగు)
జనతా (పల్లవరం)	'సంసారం'	,,
బ్రాడ్వే / గెయిటీ / సరస్వతి	'వనసుందరి'	(తమిళం)
ప్రభాత్ / చిత్ర / రాజకుమారి	'మర్మయోగి'	,,
శ్రీకృష్ణ / వారగన్	'నరపరాధి'	,,
సన్	'మహామాయ'	,,

Minerva: 'The Great Lover'
New Globe: 'Rogues of Sherwood Forest'
New Elphinstone: 'Gun Crazy'
Midland; 'A Lady without Pass-Port'
Roxy, 'Prince of Foxes'

భాయ్‌బహెన్

కృష్ణ మూవిటోన్‌వారి హిందీ చిత్రం 'భాయ్‌బహెన్' మొన్న శుక్రవారంనుండి మద్రాసు అశోక్ థియేటరులో ప్రదర్శింపబడుచున్నది. సోదరప్రేమ సౌఖ్యములకొరకు సోదరుడు త్యాగంచేయుట ఈ చిత్రం యొక్క ఇతివృత్తం. ఇందులో గీతాబాలి, ప్రేమ్ అదీబ్, నిరూపరాయ్, భారత్ భూషణ్, గోప్ మున్నగువారు నటించిరి. రామ్ దర్యానీ దర్శకత్వమును నిర్వహించెను. ఇందులో శ్రవణానంద కరమగు సంగీతము, మంచి నృత్యములు గలవు.

'జీవితం' చిత్రశత దినోత్సవం

ప్రొద్దుటూరు, మార్చి 24: ఇక్కడి శ్రీ సాయిబాబా టూరింగు టాకీసులో గత ఆదివారంనాడు 'జీవితం' చిత్రశత దినోత్సవం జరిగెను. పురపాలక సంఘాధ్యక్షులైన పాణ్యం ఎర్ర మునిరెడ్డిగారు అధ్యక్షత వహించిరి. దీనికి పురప్రముఖులనేకమంది హాజరైరి. ఎ. వి. ఎం. ప్రొడక్షన్సువారి ప్రతినిధి బి. వి. రాజుగారును అధ్యక్షులును ప్రసంగించిన అనంతరం టాకీసు యజమాని వి. వెంకటపతి రెడ్డిగారి వందనములతో కార్యక్రమం ముగిసెను. సమావేశ ప్రారంభమునకు ముందు అతిథులకు అల్పాహారవిందొసంగిరి.

'నరకవాసం' నాటక ప్రదర్శనం

బెల్లారి, మార్చి 22. మద్రాసు మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారిచే రాగూర్ మహాశయుని వంగ మాతృకనుండి అనువదింపబడిన 'నరకవాసము' అనునాటకమును మల్లాది అవధానిగారి అధ్వర్యమున స్థానిక గవర్నమెంటు జూనియర్ సర్టిఫికేటు స్కూలువారు ప్రదర్శించిరి. జిల్లా కలెక్టరగు జి. రామిరెడ్డి గారధ్యక్షత వహించిరి. ప్రదర్శనము జనరంజకముగా నుండెను.

ఫిలిం సంఘాల ప్రతినిధులసభ

బొంబాయి, మార్చి 24: దేశంలోని ఫిలిం సంఘముల ప్రతినిధులసభ ఒకటి భారత ఫిలిం సమాఖ్య నిబంధనావళి నామోదించుటకు యీ నెల 27, 28 తేదీలందు ఢిల్లీలో జరుగనున్నది. భారత చలనచిత్ర నుండలి అధ్యక్షులు చందూలాల్ షాగారు దీనికి అధ్యక్షత వహించెదరు.

ఫిల్ముదర్శనం

మదరాసు, మార్చి 24: క్రోంపేటలో శైవముత్తుస్వదలి వీధియందొక యింటియందుంచిన 'గారివాతి' అను ఫిల్ముర్లిలు 15 నిన్నరాత్రి నిప్పంటుకొని, యింటికప్పు గూడ కాలిపోయెను. సుమారు రూ 20,000 నష్టం. 3 ఫైరింజనులు మంటలార్పివవి.



ఇండియన్ రిపబ్లిక్ పార్లమెంటుకు పశ్చిమ గోదావరిజిల్లానుండెన్నుకోబడిన సభ్యుడు పుసులూరి కోదండరామయ్యగారు.

వస్తుగుణ ప్రకాశిక

గ్రంథకర్త : భీమగ్గర వీటూరి వాసుదేవశాస్త్రిగారు
రెండవకూర్పు-320 క్రొత్తవిషయములు - గ్లేజ్ కాగితము - క్యాలికోబైండు
వెల రు 8/- పోస్టేజి రు 1/- రు 9/- ముందే పంపుడు. వి. పి. గా పంపము
అద్దేపల్లి ఓకో, సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి

సిందియా
మదరాసు — రంగూను రెగ్యులర్ సర్వీసు
ఎస్. ఎస్. "జలదుర్గ"
పైన తెల్పిన ప్యాసెంజరు స్టీమరు ప్రయాణీకులతోను సరకులతోను
4—4—51 తేదీ
మద్రాసునుంచి రంగూనుకు బయలుదేరి నున్నది. ఇందు ఒకటి, రెండవ తరగతులలోను డెక్ తరగతిలోను కావలసినంత స్థలమున్నది. ప్రయాణముచేయదలచి, కావలసిన ప్యాస్‌పోర్టు కలిగియున్నవారు బుక్కింగుకు, ఇతరవివరములకు దిగువతెల్పినవారికి వ్రాయగోరెదము లేదా వారిని చూడగోరెదము.
కే. పి. వి. షేక్ మహమ్మద్ రౌతర్ అండ్ కో.,
41, లింగి చెట్టి వీధి, మద్రాసు 1.
టెలిగ్రాం అడ్రసు : "JALANATH", మద్రాసు. టెలిఫోన్ నం. 4972.
డెక్ ప్యాసెంజరు బ్రోకర్లు : ఎ. యస్. సాహెక్ తంబి మారికర్ అండ్ కో,
25, ఎర్రబాలు చెట్టి వీధి. జి. టి. మద్రాసు. ఫోన్ : 4728.

నాణ్యతకు చిహ్నము
అశోకా
వనస్పతి
రెండుమార్లు శుద్ధిచేసిన నూనె
ఆశోకాను ఉపయోగించుట వలన మీ వంట చిక్కు అన్నియు తీరును. పైగా, ఇది పోషకరమైన దగుటచే మీ కుటుంబము కంతకును మేలుచేయును.
తయారు చేసినవారు
ఈస్టు కోస్టు ఫుడ్ ప్రొడక్ట్సు లిమిటెడ్
తాడేపల్లి: గుంటూరు జిల్లా.
సోల్ సెల్లింగ్ ఏజంట్లు:
లూయీడ్రేఫస్ అండ్ కంపెనీ లిమిటెడ్
99, ఆర్మీనియన్ వీధి, మద్రాసు
2113

జ్ఞాపకముంచుకోండి "సి. జి. సి" (రిజిస్టర్డు) బ్రాండ్
బంగారు పూతపూసిన గుండీలు, ఆభరణములు
5 సంవత్సరములవరకు పూచీ
"సి. జి. సి" బ్రాండ్ గుండీలు, ఆభరణములు. నిజమైన బంగారుయొక్క గట్టి రేకుతో కప్పబడినవి.
మీ డీలర్లను అడగండి
సోల్ డిస్ట్రిబ్యూటర్లు: THE PIONEER INDUSTRIAL TRADERS, South Sinthee Road, Calcutta 2.

శతమూలికాదిలేహ్యము
40. తు-రు. 18-0-0.
లోహాభ్రకసిందూరముతో సహా, రసభస్మములతో తయారుచేయబడినది.
ఈ లేహ్యము స్త్రీపురుషాదుల సమస్త సుఖవ్యాధులవలన కలుగు బాధలను, శరీరమున బయలుదేరు పాడులు (మచ్చలు), మరియు మూత్రముతో గలసిపోయెడి ఉదక మేహము మొదలగు 20 మేహములను, 18 కుష్ఠువులను, స్త్రీల ఋతుశూల, కునుములను, అజీర్ణ గుల్మములను, అన్నహితవు లేక నోటియందు రుచి తగ్గుట మున్నగు అన్నహితవును కలుగజేయును. మా గురువర కల్పితమైన ఈ లేహ్యము మాకు తప్ప యితరులకు తెలియనేరదు. దీని విశేష గుణములు మా కేట్లాగునందు చూడవలెను ఈ లేహ్యమును జీవితాళ వదలుకొనిన రోగులు సేవించి పూర్ణారోగ్యమును పొందియున్నారు.
మా బ్రాంచి ఆ